క్లుప్తంగా

జ్యుడిషియల్ కాన్ఫరెన్స్‌కు హాజరైన డిఫెన్స్ లీగల్ చీఫ్



జ్యుడిషియల్ కాన్ఫరెన్స్‌లో చంద్రమోహన్

జగిత్యాలజోన్: క్రిమినల్ జస్టిస్ సిస్టమ్ బలోపేతంపై హైదరాబాద్‌లోని జ్యుడిషియల్ అకాడమీలో సదస్సు నిర్వహించగా, ఆ సదస్సులో జిల్లా కేంద్రానికి చెందిన డిఫెన్స్ లీగల్ ఎయిడ్ చీఫ్ కటుకం చంద్రమోహన్ పాల్గొన్నారు. ఈ సదస్సులో క్రిమినల్ జస్టిస్ ఫండమెంటల్స్, కోర్టులో సాక్ష్యాల నమోదు, నేర విచారణలో సమన్వయం తదితర విషయాలపై రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అలోక్ అర్ధి, రాష్ట్ర హైకోర్టు జడ్జి సురేందర్, ఉమ్మడి హైకోర్టు మాజీ జడ్జి టి.రజనితో పాటు ప్రముఖులు వివరించారు.

విప్‌ను కలిసిన విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు



విప్‌ను సన్మానిస్తున్న నాయకులు

మేడిపల్లి: భీమారం మండల కేంద్రంలోని విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు వేములవాడ ఎమ్మెల్యే, విప్ ఆది శ్రీనివాస్‌ను క్యాంప్ ఆఫీసులో కలిసి వారి సంఘ భవనానికి నిధులు మంజురు చేయాలని కోరారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే సంఘ భవన నిర్మాణానికి హామీ ఇచ్చినట్లు అధ్యక్షుడు అందే మహేశ్ తెలిపారు. కార్యక్రమంలో విష్ణు, అశోక్, రాములు, సంజీవ్ తదితరులు ఉన్నారు.

యాదవ సంఘాలను బలోపేతం చేస్తాం

సారంగాపూర్: యాదవుల హక్కులు సాధించుకోవడానికి జిల్లా వ్యాప్తంగా యాదవ సంఘాలను బలోపేతం చేస్తామని యాదవ సంఘం అడహాక్ కమిటీ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు గనవేని మల్లేశ్ యాదవ్, మాజీ జెడ్పీటీసీ కొల్ముల రమణ యాదవ్ అన్నారు. ఆదివారం బీర్‌పూర్ మండలంలోని కండ్లపల్లిలో సభ్యత్వాలు చేపట్టారు. కార్యక్రమంలో నాయకులు రెబ్బాస్ మల్లన్న యాదవ్, పూరెడి కొమురెల్లి, బనుక శంకర్ చల్ల లక్ష్మణ్, బండ మల్లేష్, సభ్యులు పాల్గొన్నారు.

మహిళలకు వంటల పోటీలు

జగిత్యాలజోన్: జిల్లా కేంద్రంలో అయిల్ కంపనీల ఆధ్వర్యంలో ఆదివారం మన వంటగది-మన బాధ్యత కార్యక్రమంలో భాగంగా మహిళలకు వంటల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో మొదటి బహుమతిని జ్యోతిర్మయి-శృతి, రెండో బహుమతిని లహరి-మమత, మూడో బహుమతిని దివ్య-ప్రతిభ అందుకున్నారు. ఈ వంటల పోటీకి న్యాయనిర్ణేతలుగా జమునా రాణి, డాక్టర్ రజిత, డాక్టర్ గీతిక వ్యవహరించారు. కార్యక్రమంలో అయిల్ మార్కెటింగ్ కంపనీ సేల్స్ ఆఫీసర్ శాంతి స్వరూప్, ఎల్పీజీ డిస్ట్రిబ్యూటర్లు పాల్గొన్నారు.

విద్యార్థినులకు అభినందన



విద్యార్థినులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్

జగిత్యాలటౌన్: శాతవాహన విశ్వవిద్యాలయం కరీంనగర్ నిర్వహించిన విశ్వవిద్యాలయ మహిళల అంతర్ కళాశాలల పోటీల్లో జగిత్యాల తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాల విద్యార్థినులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచినట్లు కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి గునుక శ్రీలత తెలిపారు. డిసెంబరు 27 నుంచి 30 వరకు కేరళలోని కాలికట్ విశ్వవిద్యాలయంలో జరిగే సౌత్‌జోన్ అంతర్ విశ్వవిద్యాలయ ఖోఖో పోటీల్లో పాల్గొంటారు. డిగ్రీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న దొంగ సోని ఖోఖో,బుదే మౌనిక వాలీబాల్, మామిడాల సాత్వికాంజలి, అమర్లపూడి కీర్తి అథ్లెటిక్స్ పోటీల్లో శాతవాహన యూనివర్సిటీ తరపున పాల్గొంటారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినులను అభినందించారు.

వాహనాల తనిఖీ

మెట్‌పల్లిరూరల్: మెట్‌పల్లి మండలం వెల్లుల శివారులో ఆదివారం పోలీసులు వాహనాలను తనిఖీ చేశారు. నిబంధనలు పాటించని 15 మంది వాహనదారులకు జరిమానా విధించారు. డ్రింక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టగా ఆరుగురు వాహనదారులు మద్యం తాగి వాహనం నడుతుపుతున్నట్లు గుర్తించారు. అంతకుముందు నూతనంగా విధుల్లో చేరిన కానిస్టేబుళ్లలతో సమావేశం నిర్వహించిన సీఐ నిరంజన్‌రెడ్డి పలు అంశాలపై అవగాహన కల్పించారు.

ఇరుకు దారులతో ఇబ్బంది



ఇరుకైన రహదారిపై వాహనాల రద్దీ



వెల్లులలో రహదారి పక్కన డ్రెయినేజీలోకి దూసుకెళ్లిన లారీ

- ప్రమాదకరంగా వెల్లుల ప్రధాన రహదారి
- ప్రమాదానికి గురవుతున్న వాహనాలు
- రహదారి విస్తరణపై దృష్టి సారించని వైనం

మెట్‌పల్లిరూరల్: ఇరుకు రహదారుల్లో ప్రయాణం ప్రమాదకరంగా మారుతోంది. ఏళ్ల క్రితం అప్పటి పరిస్థితులకు అనుగుణంగా నిర్మించిన రహదారులు, ప్రస్తుతం ప్రస్తుతం పెరిగిన జనాభా, వాహనాల సంఖ్య పెరిగి ఇబ్బందులు తలెత్తున్నాయి. గ్రామాల్లోని ఇరుకైనా రహదారులపై నిత్యం వందల సంఖ్యలో వాహనాలు ప్రయాణిస్తున్నాయి. ఈ క్రమంలో ముందుగా వచ్చే వాహనాలకు సైడ్ ఇస్తున్న తరుణంలో, రద్దీ ఉండే సమయాల్లో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఇరుకైన రహదారులు ఉన్న ప్రాంతాల్లో ప్రమాదాలు జరుగుతుండడం ఆందోళన కలిగిస్తోంది.

ఇరుకైన రహదారితో అవస్థలు..

అసలే ఇరుకు రహదారి,ఆ పక్కనే డ్రెయినేజీ వెరసి ప్రమాదాలకు నెలవుగా మారింది. మెట్‌పల్లి మండలం వెల్లులలోని ప్రధాన రహదారి.నిత్యం వందల సంఖ్యల వాహనాలతో రద్దీగా ఉండే ఈ రహదారిపై ప్రయాణించే వారు అవస్థలు పడుతున్నారు. ఇక్కడ ఏ మాత్రం నిర్లక్ష్యం వహించిన ప్రమాదానికి గురికాక తప్పదన్న భయాందోళనతో వాహనదారులు ప్రయాణం చేస్తున్నారు.పగలు,రాత్రి అనే తేడా లేకుండా రద్దీగా ఉండే ఈ రహదారిపై ఉదయం,సాయంత్రం సమయాల్లో పాఠశాల బస్సులతో మరింతా రద్దీగా మారుతోంది. ఏదైనా పని నిమిత్తం నిర్ణీత సమయానికి గమ్యస్థానానికి చేరుకోవాలంటే ఈ మార్గం గుండా వెళ్తే చేరుకోలేమన్న భావన వాహనదారుల్లో ఏర్పడింది.ఇటీవల ఈ రహదారిపై యూరియా లోడ్‌తో వెళ్తున్న ఓ లారీ పక్కనే ఉన్న డ్రైనేజీలోకి దూసుకుపోయింది.ఆ సమయంలో వెనుక ముందు వాహనాలు కొంత దూరంలో ఉండడంతో ప్రమాదం తప్పింది. గతంలో కూడా ప్రమాదాలు జరిగిన దాఖలలున్నాయి.

విస్తరణ చేయకపోవడంతోనే..

పెరిగిన జనాభా,వాహనాలకు అనుగుణంగా రహదారుల విస్తరణ చేపడితేనే ప్రమాదాలకు అడ్డుకట్ట వేయవచ్చు.కానీ రహదారి విస్తరణకు ప్రజల సహకారం లేకపోవడం,పాలకులు సైతం విస్తరణపై దృష్టి సారించకపోవడంతో ప్రజలకు ఇబ్బందులు తప్పడంలేదు.విస్తరణ సాధ్యం కానీ పక్షంలో ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

ఎయిడ్స్ రహిత సమాజం కోసం కృషి చేద్దాం



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న రాజారత్నాకర్

మల్లాపూర్: ఎయిడ్స్ రహిత సమాజం కోసం కృషి చేయాలని ప్రముఖ సైకాలజిస్ట్ డాక్టర్ రాజా రత్నాకర్ అన్నారు. అంతర్జాతీయ ఎయిడ్స్ నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం మల్లాపూర్ మండల కేంద్రంలోని భరతమాత కూడళి వద్ద ఎయిడ్స్‌పై వ్యాధి నివారణ కరపత్రాలను ఆయన ఆవిష్కరించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్ష చూపకూడదన్నారు. కార్యక్రమంలో నాయకులు సిరిపురం రవీందర్, ముద్దం సత్యనారాయణగౌడ్, రాజేందర్‌గౌడ్, రుద్ర రాంప్రసాద్, పెద్దిరెడ్డి లక్ష్మణ్, బోదాసు నర్సారెడ్డి, రుద్ర సురేష్, తదితరులు పాల్గొన్నారు.

బుగ్గారంలో 2కే రన్

బుగ్గారం: ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా బుగ్గారం మండల కేంద్రంలోని శ్రీగ్లోబల్ స్కూల్ విద్యార్థులు 2కే రన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎయిడ్స్‌పై ప్రజలలో అవగాహన పెంపొందించుకోవాలని పలు నినాదాలు చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నక్క రాజు, ఏఎస్సై ప్రకాశ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నూతన పీఆర్సీని వెంటనే ప్రకటించాలి



మాట్లాడుతున్న కటకం రమేశ్

జగిత్యాలటౌన్: ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా రాష్ట్ర 2వ పీఆర్సీని వెంటనే ప్రకటించాలని టీఆర్టీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కటకం రమేశ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం పట్టణంలో జిల్లా అధ్యక్షుడు తుంగూరి సురేశ్, ప్రధాన కార్యదర్శి గుర్రం శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో జిల్లా కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాపాలన విజయోత్సవాల్లో ఉపాధ్యాయులు, ఉద్యోగులు పెన్షనర్లు కూడా భాగస్వాములే అని, వారి భాగస్వామ్యంతోనే ప్రభుత్వం విజయాలు సాధిస్తుందని విజయ ఫలాలను ఉద్యోగులకు కూడా అందించాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న నాలుగు డీఏలను వెంటనే ప్రకటించాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర కన్వీనర్ సుంకిశాల ప్రభాకర్ రావు, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు గజభీంకార్ గోవర్దన్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు నాయిని విజయానంద రావు, బొల్లె చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు



విద్యార్థులకు ప్రసంసా పత్రాలు అందిస్తున్న ఎంఈవో

ధర్మపురి/ సారంగాపూర్/మల్యాల/మల్లాపూర్/ఇబ్రహీంపట్నం/కథలాపూర్/ పెగడపల్లి/బుగ్గారం: ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు మండల కేంద్రాల్లో ఆదివారం వ్యాసరచనపోటీలు నిర్వహించారు. 6 నుంచి 10 తరగతి విద్యార్థులకు రెనవబుల్ ఎనర్జీ సోర్స్ (పునరుత్పాదక శక్తి) అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందించారు. కార్యక్రమాల్లో ఎంఈ వోలు, హెచ్ఎంలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

రాయికల్: మండలంలోని రాజనగర్ గ్రామానికి చెందిన కళ్యాణికి సీఎం రిలీఫ్ ఫండ్ కింద రూ.60 వేలు మంజూరు కాగా, ఆదివారం ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి చెక్కు అందజేశారు.

కంటి ఆపరేషన్లు విజయవంతం

గొల్లపల్లి: మండలంలోని బీమ్‌రాజ్‌పల్లెలో ఇటీవల ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించి 30 మందిని ఆపరేషన్ కోసం కరీంనగర్ రేకుర్తి కంటి ఆస్పత్రికి తరలించారు. ఆపరేషన్ అనంతరం వారిని ఆదివారం ఇళ్లకు చేర్చారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు కరుణాకరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ బొమ్మెన కుమార్ తదితరులున్నారు.

పేకాటరాయుళ్ల అరెస్టు

మల్లాపూర్: మండలంలోని చిట్టాపూర్ గ్రామ శివారులో ఆదివారం రాత్రి ఆరుగురు పేకాటరాయుళ్లను అరెస్టు చేసినట్లు ఎస్సై కిరణ్‌కుమార్ తెలిపారు. చిట్టాపూర్-ధర్మారం గ్రామాల మధ్య నిర్మానుష్య ప్రాంతంలో కొంతమంది పేకాట ఆడుతున్నారన్న సమాచారంతో పోలీస్ సిబ్బందితో దాడి నిర్వహించినట్లు తెలిపారు. పేకాట ఆడుతున్న 6గురిని అదుపులోకి తీసుకుని వారి నుంచి రూ.17,785ల నగదును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

కాంగ్రెస్ అంటేనే రైతు ప్రభుత్వం

కోరుట్ల: కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతు ప్రభుత్వమని కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు జువ్వాడి కృష్ణారావు అన్నారు. పట్టణంలోని జువ్వాడి భవన్‌లో ఆదివారం మాట్లాడుతూ ముత్యంపేట చక్కెర ఫ్యాక్టరీ రూ.175 కోట్ల బకాయిలను ప్రభుత్వం చెల్లించిందన్నారు. రైతులకు రూ. 18 వేల కోట్ల రుణమాఫీ చేసిన ఘనత కూడా కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఆరు గ్యారంటీలు అమలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ, మండల అధ్యక్షులు తిరుమల గంగాధర్, కొంతం రాజం, ఏఎంసీ చెర్మన్ పన్నాల అంజిరెడ్డి, వైస్ చైర్మన్ వెంకటేష్ గౌడ్, పలువురు కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

అనాథ విద్యార్థినికి ఆర్థికసాయం

జగిత్యాలజోన్: తల్లితండ్రులు లేని అనాథ విద్యార్థిని చదువుకు దాతలు రూ.15 వేల ఆర్థిక సాయం ఆదివారం అందజేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం నిమ్మపెల్లి గ్రామానికి చెందిన ఇస్లావత్ భాస్కర్, భారతి మృతి చెందగా, వారి కూతురు నవ్యశ్రీ అనాథగా మారింది. ఈ విషయం తెలుసుకున్న జిల్లా కేంద్రానికి చెందిన సామాజిక సేవకుడు సూరజ్ శివ శంకర్ రూ.10 వేలు, మరో దాత రూ.5 వేల ఆర్థికసాయంను నవ్యశ్రీకి అందజేసి, ధైర్యాన్ని అందించారు. కార్యక్రమంలో పిల్లి బాలకృష్ణ, కారంగుల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ విద్యార్థి విభాగం గురుకుల బాట

సారంగాపూర్: బీఆర్ఎస్ విద్యార్థి విభాగం నాయకులు ఆదివారం సారంగాపూర్ కస్తూర్బా బాలికల విద్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడి విద్యార్థులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులతో మాట్లాడారు. విద్యార్థులకు భోజనం ఎలా అందుతుందని, బోధన ఇతర వసతులు ఏలా ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్వీ జగిత్యాల జిల్లా ఇన్‌చార్జి జక్కుట వెంకటేష్, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు తేలు రాజు ఉన్నారు.

మున్నూరు కాపు యువజన సంఘం అధ్యక్షుడిగా నాగేందర్

సారంగాపూర్: మండలంలోని రేచపల్లి మున్నూరు కాపు యువజన సంఘం నూతన అధ్యక్షుడిగా బాస నాగేందర్ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడిగా బాస మల్లన్న, కోశాధికారిగా లెక్కల శేఖర్, సహయ కోశాధికారిగా జుట్టు రాజు ఎన్నికయ్యారు.

జామమసీద్ కమిటి అధ్యక్షుడిగా మహ్మద్ రఫీ

మల్లాపూర్: మల్లాపూర్ జామమసీద్ కమిటీ అధ్యక్షుడిగా మహ్మద్ రఫీను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం మల్లాపూర్ మండల కేంద్రంలోని జామమసీద్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో నూతన కమిటి కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా షేక్ పాషా, ప్రధాన కార్యదర్శిగా షేక్ చాంద్, కోశాధికారిగా ఎండీ.అఫ్సర్, కార్యదర్శిగా షేక్ రఫీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు.

యువజన సంఘం అధ్యక్షుడిగా మోర గణేష్

రాయికల్: మండలంలోని అల్లీపూర్ మార్కండేయ పద్మశాలీ యువజన సంఘం అధ్యక్షులుగా మోర గణేష్, ఉపాధ్యక్షులుగా నామని శేఖర్, ప్రధాన కార్యదర్శిగా మోర శివ, కోశాధికారిగా నామని లక్ష్మీ నర్సయ్య, సంయుక్త కార్యదర్శిగా స్వర్గం శ్రీనివాస్ ముఖ్య సలహాదారులుగా వెంకటేష్, బాలె శేఖర్ , భోగ నరసయ్య , వేముల సతీష్ , మిట్టపల్లి దామోదర్ , బొమ్మ కంటి సురేష్,లను నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు.

రెడ్డి సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

జగిత్యాలరూరల్: జగిత్యాల రూరల్ మండలం పోరండ్లలో రెడ్డి సంక్షేమ సంఘం కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా దుంపల గంగారెడ్డి, ఉపాధ్యక్షుడిగా పొన్నాల రాజేందర్ రెడ్డి, కోశాధికారిగా బేతి చిన్న మహిపాల్ రెడ్డిలను ఎన్నుకున్నారు.

ఉచిత వైద్య శిబిరాలు

సారంగాపూర్: మండల కేంద్రంలో కరీంనగర్‌కు చెందిన వన్ ఆస్పత్రి ఆధ్వర్యంలో సోగాల్ల విజయ్‌కుమార్ నేతృత్వంలో ఆదివారం వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరంలో వైద్యులు రోగులకు ఉచితంగా పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులను పంపిణీ చేసారు. కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ మునవర్, డాక్టర్ బావన, డాక్టర్ మర్రి మహేష్‌రెడ్డి, దాదాపు 228 మందికి పైగా రోగులకు వైద్యపరీక్షలు నిర్వహించారు.

తిమ్మాపూర్‌లో..

ఇబ్రహీంపట్నం: మండలంలోని తిమ్మాపూర్‌లో గ్రామ అభివృద్ధి కమిటీ, కరీంనగర్ మెడికవర్ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించి, గ్రామస్తులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నేరెళ్ల దేవేందర్ మెడికవర్ ఆసుపత్రి సిబ్బంది, వీడీసీ సభ్యులు పాల్గొన్నారు

కథలాపూర్: మండలకేంద్రంలో కోరుట్లకు చెందిన రెనే ఆస్పత్రి ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్యశిబిరంలో 250 మందికి వైద్యచికిత్సలు అందించి ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో వైద్యుడు ఎం.డీ సమీర్, ఆసుపత్రి ప్రతినిధులు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

వర్గీకరణ వ్యతిరేక శక్తులను ఎదుర్కోవాలి

బుగ్గారం: ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తున్న శక్తులను ఎదుర్కోవాలని ఎమ్మార్పీఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు సురుగు శ్రీనివాస్ అన్నారు. బుగ్గారంలో ఆదివారం ఎంఆర్పీఎస్ మండల కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షుడిగా నక్క జితేందర్ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో చిర్ర లక్ష్మణ్, దూమాల గంగారాం, దూడ లక్ష్మణ్, గడ్డం రమేష్, గజ్జెల లక్ష్మీనారాయణ, ఎర్రం లక్ష్మణ్, బెజ్జంకి సతీశ్ తదితరులు పాల్గొన్నారు.

బాల మల్లేశ్ మృతి సీపీఐకి తీరని లోటు

పెగడపల్లి: సీపీఐ రాష్ట్ర కార్యదర్శి బాల మల్లేశ్ మృతిపట్ల పార్టికి తీరని లోటని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఇరుగురాల భూమేశ్వర్ అన్నారు. విద్యార్థి దశ నుంచి సీపీఐ అనుబంధ సంస్థల్లో చురుకుగా పని చేసిన మల్లేశ్ రాష్ట్ర కార్యదర్శి వరకు అనేక సేవలు అందించారని, ఆయన మృతి పట్ల భూమేశ్వర్ సంతాపం వ్యక్తం చేశారు.



సారంగాపూర్: మండలంలోని బట్టపల్లి గ్రామంలో 10 ఏళ్ల క్రితం చేపట్టిన అంబేద్కర్ సంఘ భవన నిర్మాణం ఇప్పటికి పూర్తి కాలేదు. భవన నిర్మాణం కోసం ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, ఎమ్మెల్యే సంజయ్‌కుమార్,అప్పటి ఎమ్మెల్సీ కవిత విడతల వారిగా రూ.15 లక్షల వరకు నిధులు మంజూరు చేశారు. కానీ ఇప్పటి వరకు భవనం పూర్తి కాలేదు. భవన నిర్మాణం పూర్తి చేయాలని దళిత సంఘాల నాయకులు పూడూరి శోభన్, గ్రామస్తులు కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
చౌడారపు గంగాధర్, ఎంపీడీవో, సారంగాపూర్, సెల్ నంబర్: 9440468508

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9705346639, 9440061630, 9705346643

ఆలయాల్లో ప్రజాపాలన విజయోత్సవాలు



కొండగట్టులో విజయోత్సవాలు ప్రారంభిస్తున్న ఈవో

కొండగట్టు: ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా కొండగట్టు అంజన్న ఆలయంలో కార్యక్రమాలను ఆలయ ఈవో రామకృష్ణరావు ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈ నెల ఒకటో తేదీ నుంచి 9వ తేదీ వరకు ఈ కార్యక్రమాలు జరుగుతాయని పేర్కొన్నారు. సహస్రనామార్చన, అభిషేకం, వేద పారాయణం, సామూహిక భజన, తీర్థ ప్రసాద వితరణ, 11 సార్లు హనుమాన్ చాలీసా, విష్ణు సహస్రనామ పారాయణం, సామూహిక భజన తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాలు నిత్యం ఉంటాయని తెలిపారు.

ధర్మపురి: ధర్మపురి శ్రీలక్ష్మీనృసింహస్వామి దేవస్థానంలో ప్రజాపాలన - ప్రజా విజయోత్సవ వేడుకలను ఆదివారం ప్రారంభించారు. దేవాదాయశాఖ కమీషనర్ ఉత్తర్వుల మేరకు ఈనెల 1 నుంయి 9 వరకు ఆలయాల్లో విజయోత్సవ వేడుకల సందర్భంగా ప్రతి రోజు ప్రధానం ఆలయం, అనుబంధ ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని దేవస్థానం ఈవో శ్రీనివాస్ తెలిపారు. 4న ఆలయాల్లో ప్రత్యేక పూజలు, సుదర్శన నృసింహ హోమాలు నిర్వహిస్తామని, ముఖ్య అతిథిగా విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ హాజరు కానున్నట్లు పేర్కొన్నారు.

కేతేశ్వరస్వామి కంకాలమ్మ దేవి బోనాల జాతర



అంబారిపేటలో బోనాలతో వస్తున్న భక్తులు

కథలాపూర్: మండలంలోని అంబారిపేటలో మేదరి సంఘం ఆధ్వర్యంలో శ్రీ కేతేశ్వరస్వామి కంకాలమ్మ దేవి జాతర ఉత్సవాలు ఆదివారం ప్రారంభమయ్యాయి. ఉదయం వేళ భక్తులు దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు బోనాలతో ఊరేగింపుగా వచ్చి పూజలు చేసి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. సోమవారం ఉదయం ఆలయం వద్ద అన్నదానం ఉంటుందని నిర్వాహకులు తెలిపారు.

ఘనంగా అయ్యప్ప పడిపూజ



పడిపూజలో పాల్గొన్న అయ్యప్ప స్వాములు

కోరుట్ల: పట్టణంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో 18 వ దీక్షా పరుడు నిమిషకవి నాగరాజు ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి పడి పూజ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వాముల భజనలు,కీర్తనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పాలెపు రాము శర్మ, ఆలయ అధ్యక్షుడు అంబటి శ్రీనివాస్ స్వామి, తులసి కృష్ణా, గట్ల శ్రీనివాస్, కిశోర్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్ప పల్లకీసేవ



పల్లకీ సేవలో పాల్గొన్న అయ్యప్ప దీక్షస్వాములు, భక్తులు

మల్లాపూర్: మండలంలోని కుస్తాపూర్‌లో ఆదివారం అయ్యప్ప స్వామి పల్లకీ సేవను ఘనంగా నిర్వహించారు. మహిళలు మంగళహారతులతో తరలిరాగా, స్థానిక ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అయ్యప్ప దీక్షదారులు ఊరేగింపుగా పల్లకీ సేవ నిర్వహించారు. ప్రధాన కూడళ్ల వద్ద అయ్యప్ప దీక్షదారులు చేసిన నృత్యాలు ఆలరించాయి. కార్యక్రమంలో స్థానిక నాయకులు, అయ్యప్ప స్వామి భక్తులు, మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ముగిసిన క్రీడా పోటీలు



గొల్లపల్లి: మండల కేంద్రంలో నెహ్రూ యువజన కేంద్రం, ఫ్రెంచ్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన బ్లాక్ లెవల్ క్రీడా పోటీలు ఆదివారం ముగిశాయి. కబడ్డీ పోటీల్లో ప్రథమ స్థానంలో రాపల్లి టీం, ద్వితీయ స్థానంలో దట్నూర్, వాలీబాల్‌లో విజేతగా గొల్లపల్లి, రన్నరప్‌గా మల్లన్నపేట నిలిచింది. పరుగు పందెంలో మనోహర్, సాయి విజేతలుగా నిలిచారు. విజేతలకు బీజేపీ మండల అధ్యక్షుడు కట్ట మహేశ్, చైల్డ్ మ్యారేజ్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ భూమేశ్, పుప్పాల మహిపాల్ బహుమతులు అందించారు. కార్యక్రమంలో రాజ నర్సింహరావు, అంకం సురేష్, రవితేజ తదితరులు పాల్గొన్నారు.